**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేదీ.18.06-2018.**

# <u>రోడ్డు ప్రమాదం కేసులో నిందితునకు జరిమాన</u>

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని గన్నవరం పోలీస్‌స్టేషన్‌లో 2017వ సంవత్సరంలో **నమోదైన క్రైం.నెం.387/2017 సెక్షన్ 337 ఐ.పి.సి** కేసులో నిందితుడైన గన్నవరం, బుద్దవరానికి చెందిన నక్కా గోపాల రావు(30)కు ఈ రోజు అనగా ది.18.06.2018న 2వ సెకండ్ స్పెషల్ జుడీషియల్ మోజిస్ట్రేట్ కోర్టులో నేరం ఒప్పుకున్నందున నిందితునకు రూ.500 జరిమానా విధించడం జరిగింది.

విచారణలో...ది.20.12.2017వ తేది మధ్యహ్నం 12.30 గంటలకు కంకిపాడు, వేల్పూరు గ్రామానికి చెందిన పామర్తి రమేష్(48) బుద్దవరంలో గల కర్రీ పాయింట్ షాపుకు తనకు ఉన్నటువంటి బైకుపై వెళ్ళుతుండగా బుద్దవరం సెంటర్ వద్ద గల తన షాపు దగ్గర టర్నింగ్ తిరుగుతుండగా వెనుక నుండి వస్తున్న ఎపి16విడబ్లూ7375 నెంబర్ గట బైకు గల వ్యక్తి అతివేగంగా, నిర్లక్ష్యంగా, హారను కొట్టకుండా తన బైకును గుద్దగా ఫిర్యది తన బైకుతో సహా క్రింద పడిపోవడం జరిగంది. ఈ క్రమంలో క్రింద పడి దెబ్బలు తగిలిన పామర్తి రమేష్‌ను చుట్టుప్రక్కట వారు అవుటుపల్లి పిన్నమనేని హాస్పటల్‌లో జాయిన్ చేయగా, హాస్పటల్‌లో ఇచ్చిన స్టేట్‌మెంట్ ఆదారంగా గన్నవరం పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తుచేసినారు.

దర్యాప్తులో భాగంగా నిందితుడైన గన్నవరం, బుద్దవరానికి చెందిన నక్కా గోపాల రావు(30) నేరం చేసి నట్లు కోర్టులో ఒప్పుకున్నందున 2వ సెకండ్ స్పెషల్ జుడీషియల్ మోజిస్ట్రేట్ కోర్టు జడ్జి శ్రీ రామయ్య గారు, ఈ రోజు అనగా ది.18.06.2018న నిందితునకు రూ.500 జరిమాన విధించడం జరిగింది.

---xx---